

కుప్పం మున్సిపాలిటీ పలార్లపల్లెలో జగనన్న కాలనీ

పలార్లపల్లె జగనన్న కాలనీలో మొండిగోడల ఇంటిపక్కనే ఇంతెత్తున లేచిన మేడ

గుడుపల్లె మండలం యామగానిపల్లెలో కనీస సదుపాయాలకు నోచుకోని జగనన్న కాలనీ

జగనన్న కాలనీలపై విజిలెన్స్ విచారణ

- లేఅవుట్లు, పక్కా గృహాల పేరుతో నిధుల స్వాహాపై తనిఖీలు

కుప్పం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన దందాలు, స్వాహాలు ఇప్పుడిప్పుడే ఒకటొకటిగా బయటపడుతున్నాయి.నియోజకవర్గవ్యాప్తంగా జగనన్న కాలనీల పేరుతో 8,046 పక్కా గృహాలు మంజూరు కాగా, రూ.95.03 కోట్ల చెల్లింపులు లబ్ధిదారులకు జరిగాయి. అయితే జగనన్న కాలనీలని పేరుపెట్టి, ఎగుడుదిగుడు గుట్టల్లో నిర్మించిన ఈ కాలనీలు కనీస నివాసయోగ్యం కాకపోగా, వీటి పేరుతో అప్పటి నాయక శ్రేణి జరిపించిన స్వాహా పర్వం నిజమైన పేదలను ఇప్పటికీ నిరాశ్రయులుగానే ఉంచేసింది. నిజమేమిటంటే, జగన్‌రెడ్డి చెప్పుకున్న పక్కా ఇళ్లలో ఒక్కటి కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్మించలేదు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అనే కేంద్ర ప్రభుత్వ పథకం కింద పక్కా ఇళ్ల నిర్మాణం సాగింది. అంటే 'సొమ్మొకడిది - సోకొకడిది' అన్న తీరులో జగన్ ప్రచారం సాగిందన్నమాట. కుప్పం నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఏకంగా 8,046 పక్కా గృహాలు మంజూరయ్యాయి. ఇందులో 4,452 గృహాల నిర్మాణం పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన గృహాల నిర్మాణం వివిధ దశల్లో వుందంటున్నారు. యూనిట్ కాస్ట్ రూ.1.80 లక్షలు, ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు పట్టా ఇచ్చి, అందులోనే ఇంటి నిర్మాణం చేయాలన్నది నిబంధన. ఇంటి నిర్మాణాలకు సంబంధించి అదే ప్రభుత్వ హయాంలో రూ.95.03 కోట్లు చెల్లించేశారు.

- దోచుకున్నోళ్లకు దోచుకున్నంత

పేదవారికి నీడ కల్పించడం మాట అటుంచి, వారిని దోచుకుని, లబ్ధిదారుల పేరుతో నాటి వైసీపీ నాయకులు జేబులు నింపుకోవడానికి జగనన్న కాలనీలు బాగా ఉపయోగపడ్డాయి. నిజమైన లబ్ధిదారులకు కాకుండా అస్మదీయులకు పట్టాలు ఇవ్వడమేకాదు, గృహాల మంజూరు కూడా జరిగిపోయింది. అర్హత కలిగిన లబ్ధిదారులనుంచి కూడా వేల రూపాయల వసూళ్లు సాగాయి. అంతేకాదు, రాజకీయులకు అస్మదీయులు, నిజంగా పేదవారు కానివారు పట్టాలను అమ్మేసుకున్నారు. ఆయా స్థలాల్లో ఇళ్లు నిర్మించేసినట్లు మరికొంతమంది రికార్డులు సృష్టించి బిల్లులు డ్రా చేసి తినేశారు. అంటే ఇళ్ల నిర్మాణం కాకనే అయినట్లు మాయాజాలం సృష్టించారన్నమాట. ఇక జగనన్న కాలనీలకు కరెంటు, రోడ్లు, నీళ్ల వంటి సదుపాయాలు కల్పించేశామని చెప్పి, ఆయా పంచాయతీల పరిధిలో బోగస్ బిల్లులు పెట్టుకుని ఆ పేరుతో కూడా నిధుల స్వాహా జరిగింది. ఎక్కడా ఎటువంటి సౌకర్యాలూ జరగలేదని, ఇప్పటికీ జగనన్న కాలనీలు రోడ్లు, కరెంటు, నీళ్ల వంటి కనీస సదుపాయాలు లేక అంధకారంలో మగ్గిపోతున్నాయని ఏ కాలనీకి వెళ్లి చూసినా తెలిసిపోతుంది. నిజమైన పేదలు కొంతమంది ఈ కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్నా నివాసముండలేక, తిరిగి అద్దె ఇళ్లకు వచ్చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

- ప్రభుత్వానికి ఫిర్యాదులు

జగనన్న కాలనీల పేరుతో జరిగిన నిధుల స్వాహా పర్వం, ఆశ్రిత పక్షపాతం, నిజమైన లబ్ధిదారులకు మేలు చేకూరకపోగా, డబ్బులు తీసుకుని అనర్హులకు కేటాయించడం, నిజమైన లబ్ధిదారులనుంచి కూడా కమీషన్లు వసూలు చేయడం, మౌలిక సదుపాయాలు కల్పించకనే ఆ పేరుతో నిధులు స్వాహా చేయడం వంటి అవకతవకలపై ప్రస్తుత ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ అధికారులు సుమారు పదీ పదిహేను రోజుల క్రితం కుప్పం వచ్చి జగనన్న కాలనీల్లో పర్యటించారు. కాలనీలలో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కొంతమంది లబ్ధిదారులను విచారించారు. ఈ కాలనీలకు సంబంధించిన లేఅవుట్లు, పక్కా గృహాల నిర్మాణాలు, లబ్ధిదారుల వివరాల రికార్డులను రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖాధికారుల నుంచి తీసుకువెళ్లారు. జగనన్న కాలనీల పేరుతో జరిగిన దందాలో అధికారుల పాత్ర గురించి కూడా వారు ఆరా తీస్తున్నారు. ఇదే క్రమంలో మళ్లీ రెండుమూడుసార్లు విజిలెన్స్ అధికారులు కుప్పం వచ్చివెళ్లినట్లు సమాచారం. ఈ ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా విచారణ కొనసాగితే త్వరలోనే జగనన్న కాలనీలను దోచుకున్న దొంగలు బయటపడే అవకాశం ఉంది. దీనిపై గృహ నిర్మాణ శాఖ డీఈఈ సుబ్రహ్మణ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా జగనన్న కాలనీలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న మాట వాస్తవమేనని చెప్పారు. వారు అడిగిన రికార్డులు అప్పగించామని తెలిపారు.

లేఅవుట్ల నిర్మాణం పేరుతో నిధుల స్వాహా

జగనన్న కాలనీలకోసం స్థలాలను సేకరించి చదును చేసే మిషతో రూ.లక్షలాది నిధులు నాటి వైసీపీ నేతలు దిగమింగారన్న ఆరోపణలు ఉన్నాయి. ఉదాహరణకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పలార్లపల్లె, బైరుగానిపల్లె, బేవనపల్లెల్లో జగనన్న కాలనీలకు లే అవుట్లు వేశారు. పలార్లపల్లెలో 6.37 ఎకరాలు, బైరుగానిపల్లెలో 9.51 ఎకరాలు, బేవనపల్లెలో 7.77 ఎకరాలలో లేఅవుట్లు వేసి, ఏకంగా 1,104 సైట్లు సిద్ధం చేశారు. ఆయా లేఅవుట్లు వేసే సమయంలో భూముల చదును పేరుతో లక్షలాది రూపాయల బిల్లుల స్వాహా పర్వం నడిచినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికీ ఆయా లేఅవుట్లు ఎగుడుదిగుడులుగా, గుట్టలమయమై కనిపిస్తాయి. అంటే తూతూమంత్రంగా చదును చేసే పనులు జరిగాయన్నమాట. నిధులు డ్రా అయ్యాయి కానీ, ఆ మేరకు పనులు జరగలేదన్నదానికి ప్రస్తుతం దుస్థితితో కొనసాగుతున్న జగనన్న కాలనీలే ప్రత్యక్ష నిదర్శనం.

గండికోట నుంచీ చిత్తూరుకు, కుప్పానికి నీళ్లు

- పాత ప్రతిపాదన పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వ పరిశీలన
- చిత్తూరులో ఏపీఎస్పీ బెటాలియన్‌కు 40 ఎకరాల భూమి కేటాయింపు
- వచ్చే ఏడాదినుంచి అమల్లోకి తల్లికి వందనం పథకం
- మంత్రిమండలి తాజా నిర్ణయాలు

చిత్తూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే జిల్లాకు కృష్ణాజలాలు రానున్న నేపథ్యంలో అదనంగా గండికోట రిజర్వాయరు నుంచి కూడా పలు లింకుల ద్వారా కుప్పం,చిత్తూరు పట్టణాలకు నీళ్లను కేటాయించే పథకాన్ని పునరుద్ధరించే అంశాన్ని కూటమి ప్రభుత్వం పరిశీలించనుంది.గండికోట రిజర్వాయర్ నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యోగివేమన రిజర్వాయర్ మీదుగా హంద్రీనీవా లింక్ ద్వారా కుప్పానికి, చిత్తూరుకు నీళ్లను తెచ్చేందుకు గత టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక దాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో గండికోట రిజర్వాయరు నుంచి కుప్పం,చిత్తూరు పట్టణాలకు నీళ్లను కేటాయించే పథకాన్ని పునరుద్ధరించే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు.గత టీడీపీ సర్కారు హయాంలో గండికోట- చిత్రావతి- యోగివేమన మీదుగా హంద్రీనీవా మెయిన్ కెనాల్‌కు 2 వేల క్యూసెక్కుల నీళ్లను కేటాయించడానికి రూ.1800 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక దాన్ని రద్దు చేసి రూ.5036 కోట్లతో గండికోట నుంచి గాలేరు నగరి, హంద్రీనీవా లింకు మీదుగా పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు నీళ్లను తెచ్చేందుకు ప్రతిపాదించింది. ఆ మేరకు అప్పట్లోనే రూ.వెయ్యి కోట్ల మేర పనుల్ని ఆ పార్టీ నేత పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీ చేపట్టింది. ఆ ప్రతిపాదన సరిగా లేకపోవడంతో పాటు పీఎల్ఆర్ కంపెనీ పనుల్లో నాణ్యత లేదని కూటమి ప్రభుత్వం పాత ప్రతిపాదనను మళ్లీ పునరుద్ధరించనుంది. హంద్రీనీవా మెయిన్ కెనాల్‌లో ఇప్పటికే 750 క్యూసెక్కుల కృష్ణాజలాలను కేటాయించగా.. ఈ ప్రతిపాదన అమలైతే అదనంగా మరో 750 క్యూసెక్కులు నీళ్లు వస్తాయి. పుంగనూరు బ్రాంచి కెనాల్‌కు 380 క్యూసెక్కులకు అదనంగా మరో 800 క్యూసెక్కుల నీళ్లు వస్తాయి.దీని అంచనా వ్యయం అప్పటి టీడీపీ హయాంలో రూ.1800 కోట్లు ఉండగా..ఇప్పుడు సుమారు రూ.2 వేల కోట్ల వరకు పెరగవచ్చు.

- 1.52 లక్షల మంది తల్లులకు వందనం

పిల్లల్ని పాఠశాలలకు పంపించే తల్లుల ఖాతాల్లో ఏడాదికి రూ.15 వేలు వేసే తల్లికి వందనం పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేందుకు మంత్రిమండలి నిర్ణయించింది. ఒక్కో బిడ్డ చొప్పున లెక్కేసుకుంటే జిల్లాలో సుమారు 1.52 లక్షల మంది తల్లులు అర్హత పొందనున్నారు. కూటమి ప్రభుత్వం ఎంతమంది బిడ్డలున్నా.. అమలు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో అర్హుల సంఖ్య పెరిగే అవకాశముంది. అమ్మ ఒడి పేరుతో వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లు అమలు చేయగా.. చివరి ఏడాది నగదు జమ చేయని విషయం తెలిసిందే.

- చిత్తూరులో స్పెషల్ పోలీసు బెటాలియన్

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు (ఏపీఎస్పీ) బెటాలియన్‌ను చిత్తూరులో ఏర్పాటు చేసేందుకు యాదమరి మండలం జంగాలపల్లెలో 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీఎస్పీ బెటాలియన్ ఇప్పటికే ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో ఉండగా.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లేదు. గత ప్రభుత్వం జిల్లాకు బెటాలియన్‌ను మంజూరు చేసినా, ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం చేసింది. పెనుమూరు మండలంలో బెటాలియన్ కోసం 50 ఎకరాల భూసేకరణకు ప్రయత్నించినా.. ఒకే చోట అంత ప్రభుత్వ భూమి లేకపోవడంతో కుదరలేదు. దీంతో చిత్తూరు పోలీసు ట్రైనింగ్ సెంటర్ వెనకున్న గుట్టను (యాదమరి మండల పరిధి) 50 ఎకరాల మేర అప్పటి కలెక్టర్ కేటాయించారు. కూటమి ప్రభుత్వం దీని ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించి క్లీనింగ్ కూడా ప్రారంభించింది. మూడు నెలల కిందట అసిస్టెంట్ కమాండెంట్, ఏఆర్ విభాగ అధికారులు ఇక్కడికి వచ్చి ఎస్పీ మణికంఠతో మాట్లాడి పనుల్ని పర్యవేక్షిస్తున్నారు. గుట్టను చదును చేసి.. గ్రౌండ్, ప్రహరీ, క్వార్టర్స్, కార్యాలయ భవనాలను ఏర్పాటు చేసేందుకు సుమారు రెండేళ్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. గతంలో జిల్లాలో జరిగే పెద్దస్థాయి కార్యక్రమాలకు వెంకటగిరిలోని 9వ బెటాలియన్, భాకరాపేటలోని 11వ బెటాలియన్ల నుంచి పోలీసులు వచ్చేవారు.చిత్తూరులో బెటాలియన్ ఏర్పాటు పూర్తి చేస్తే.. వందలమంది ఏపీఎస్పీ పోలీసులు స్థానికంగా అందుబాటులో ఉంటారు.

టీడీపీ కార్యదర్శిపై వైసీపీ దాడి

జాతీయ రహదారిపై బైఠాయించిన తెలుగు తమ్ముళ్లు



దాడిలో గాయపడ్డ పురుషోత్తం, రాజేష్‌లతో రోడ్డుపై ధర్నా

నగరి, జనవరి 2(ఆంధ్రజ్యోతి):నగరి మండలం తడుకుపేట పంచాయతీలో గురువారం రాత్రి వైసీపీ శ్రేణులు జరిపిన దాడుల్లో టీడీపీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడితో పాటు రాజేష్ అనే కార్యకర్త గాయపడడం ఉద్రిక్తతకు దారితీసింది.తడుకుపేట పంచాయతీ పరిధిలోని తడుకులో,ఎస్వీపురంలో ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్లు మంజూరయ్యాయి. రోడ్డు పనులు చేపట్టేందుకు రాజేష్ చదును చేయించారు. గ్రావెల్‌కోసం మాట్లాడి వచ్చారు. ఈ విషయం తెలిసిన వైసీపీ నాయకులు రోడ్డెలా వేస్తారో చూస్తామంటూ రెండు రోజుల క్రితం రాజేష్‌పై దాడి చేసినట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన పురుషోత్తం నాయుడు రాజేష్‌ను తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు.ఈ నేపథ్యంలో గురువారం వైసీపీకి చెందిన సత్యను పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించి సాయంత్రం పంపేశారు.గురువారం రాత్రి 8గంటల సమయంలో పురుషోత్తంనాయుడు, రాజేష్ నగరికి వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా వైసీపీ శ్రేణులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ విషయం తెలిసిన టీడీపీ శ్రేణులు గాయాలపాలైన పురుషోత్తం, రాజేష్‌లను తడుకుపేట వద్ద జాతీయ రహదారిపై పడుకోబెట్టి ధర్నాకు దిగారు. గంటన్నరకు పైగా వీరి ఆందోళన కొనసాగింది.నగరి,నింద్ర,విజయపురం మండలాలకు చెందిన పోలీసులు కూడా తడుకుపేటకు చేరుకున్నారు.10గంటలకు సీఐ మహేశ్వర్ ఆందోళనకారులతో చర్చించారు.నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారు.గాయపడిన పురుషోత్తం, రాజేష్‌లను నగరి ఆస్పత్రికి తరలించారు.



తలపై గాయంతో రాజేష్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పురుషోత్తం







కాలినడకన తిరుమలకు
నటి రాశి సింగ్

ప్రసన్న వదనం, భూతద్దం భాస్కర్ నారాయణ, ప్రేమ్‌కుమార్, పోస్టర్ వంటి చిత్రాల్లో నటించిన నటి రాశి సింగ్ గురువారం కాలినడకన తిరుమలకు వచ్చారు. శ్రీవారిమెట్టు మార్గం ద్వారా ఆమె సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

శ్రీవారి సేవలో సినీ హాస్యనటులు

తిరుమల,జనవరి2(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం సినీ హాస్యనటులు సత్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం రాజేష్ ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో దర్శించుకున్నారు. వీరికి ఆలయ సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం నటుడు శ్రీనివాస్‌రెడ్డి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ.. నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా శ్రీవారి ఆశీస్సుల పొందేందుకు తిరుమలకు వచ్చామన్నారు. తర్వాత సత్యం రాజేష్ మాట్లాడుతూ తాను నటించిన రెండు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. 'పొలిమేర' నూతన చిత్రం షూటింగ్ రెండుమూడు నెలల్లో ప్రారంభంకానుందన్నారు. వీరికి చూడటానికి అభిమానులు పోటీపడ్డారు. వారితో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

సత్య, సత్యం రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి →



శ్రీహరి సర్వదర్శనానికి 7 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 7 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లోని 13 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచిఉన్నారు.

మంగళవారం నాటి హుండీ ఆదాయం : రూ.3.13 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 69,630

తలనీలాలు సమర్పించినవారు : 18,965





ఆరోగ్యమే మహా భాగ్యమంటారు. ప్రస్తుత జీవన విధానంలో దీనికి మరింత ప్రాముఖ్యత పెరిగింది. ఆహారం నుంచి జీవనశైలి వరకూ అన్నీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. వయసుతో సంబంధం లేకుంగా అనారోగ్యం బారినపడుతున్నారు. యుక్త వయసులో ఉన్నవారూ గుండెపోటుతో కుప్పకూలుతున్న వైనాలు చూస్తున్నాం. మధుమేహం,బీపీ సరేసరి. ప్రతినెలా ఆస్పత్రి లేదా మందుల షాపు చుట్టూ తిరుగుతున్నవారే అధికం. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయంలో జాగ్రత్తలు పాటిస్తే అనారోగ్యం దరిచేరదంటున్నారు వైద్య నిపుణులు.

- తిరుపతి(వైద్యం), ఆంధ్రజ్యోతి




ఆరోగ్యమే ఆనందం

ఆరోగ్య పరీక్షలు ముఖ్యం



ప్రస్తుతం బీపీ, షుగర్ ఎక్కువ మందిలో కనిపిస్తున్న వ్యాధులు. వీటితోపాటు గుండె, మహిళలకు గైనిక్ సమస్యలు కూడా పెరుగుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా ఎక్కువ మందిలో షుగర్ వ్యాధి లక్షణాలు కలవరపరుస్తున్నాయి. అందరూ ఆహారంపై శ్రద్ధ పెట్టాలి. పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. క్రమం తప్పక ఆరు నెలలకు ఒకసారైనా డాక్టర్ దగ్గరకు వెళ్లి షుగర్, బీపీ, గుండె సంబంధిత సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి. గర్భవతులు ప్రతీ నెలా తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వ్యాయామం చేయాలి. అనవసరపు ఒత్తిళ్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలి. మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి.

- డాక్టర్ కృష్ణప్రశాంతి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్



అనారోగ్యానికి యోగాతో చెక్


రోజూ యోగా చేస్తే సాధారణ, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడరు. యోగాతోపాటు సులువుగా జీర్ణమయ్యే మిత ఆహారాన్ని, ఎక్కువ శాతం నీటిని తీసుకోవాలి. చిన్నవయసు నుంచే యోగాను అలవాటు చేయడం వలన ఆరోగ్యంగా ఎదుగుతారు. దేవాలయాలకు వెళ్తే అక్కడ మనం చేసే స్వామి వారికి నమస్కారం నుంచి ప్రదక్షిణల వరకు ప్రతీది యోగాలో భాగమే.

- డాక్టర్ నానబాల జగదేక ప్రతాప్, యోగా నిపుణుడు

ఆహారంతోనే ఆరోగ్యం

ఆరోగ్యం ఆహారంలోనే ఉంటుంది. బయట ఆహారం, జంక్ ఫుడ్స్ తీసుకోవడం వలన వ్యాధుల బారిన పడుతున్నారు. అందుబాటులో ఉండే ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం ఉత్తమం. పచ్చదనంతో నిండిన కూరగాయాలు చక్కటి ఆరోగ్యాన్ని ఇస్తాయి. పిల్లలకు పానీపూరీలు, చాట్‌లు, బయట హోటళ్లలోని ఫుడ్ పెట్టకూడదు. రంగులు కలిపిన ఆహారాన్ని తినకూడదు. ఇంట్లో చేసిన ఆహారాన్ని మాత్రమే పెట్టడం మేలు. ఇంట్లో చేసుకునే పిండి వంటలు ఆరోగ్యానికి దోహదపడతాయి. మాంసాహారం తక్కువగా తీసుకోవాలి. పాలు, గుడ్లు, చేపలు వంటి వాటివి ఎక్కువగా తీసుకుంటే మంచిది.

- ప్రసాద్, డైటీషియన్, రుయాస్పత్రి



పందెం కోళ్లను బరిలోకి దింపేందుకు సై అంటున్నారు కొందరు. మరో పది రోజుల్లో పండుగలు మొదలు కానుండటంతో.. ఇప్పటికే చాలావరకు కోళ్లను జిల్లాకు తీసుకొచ్చారు. వీటికి పౌష్టికాహారం అందిస్తున్నారు. కోళ్ల పందేలపై నిషేధమున్నా.. పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా.. ఎక్కడికక్కడ గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించేందుకు బరులు సిద్ధమవుతున్నాయి.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి



పందేనికి సై

కోళ్ల రకం, రంగును బట్టి రూ.2 లక్షల వరకు పలుకుతున్న ధర

సంక్రాంతి సీజన్‌తో పెరిగిన డిమాండ్

సంక్రాంతికి పట్టణాలు, పల్లెలు సిద్ధమవుతున్నాయి. చాటుమాటుగా కోడి పందేల నిర్వహణకూ పలువురు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో పలు రకాల కోళ్లకు డిమాండు పెరిగింది. పందేలకు అవసరమైన కోడి పుంజులకు మూడు నెలల నుంచి తమిళనాడు, పలమనేరు, ఊత్తుకోట, చెన్నై, ఏకాంబరకుప్పం, నారాయణవనం వంటి ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు కూడా. కోడి పందేలు ఎక్కడా నిర్వహించకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా.. చాలాచోట్ల నిర్వాహకులు మాత్రం బరులు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు జిల్లాకు దాదాపు 20 వేల వరకు పందెం కోళ్ల కోళ్ల తీసుకొచ్చినట్లు చెబుతున్నారు. కోళ్ల జాతి రకం, రంగును బట్టి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ధర పలుకుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే తీసుకొచ్చిన ఈ కోళ్లను కొందరు అతిజాగ్రత్తగా చూసుకొంటున్నారు. కోళ్లకు పెరిగిన డిమాండు నేపథ్యంలో కొందరు వీటిని తీసుకొచ్చి విక్రయించడం పనిగా పెట్టుకున్నారు. దీనికి సోషల్ మీడియాను వాడుకుంటున్నట్లు తెలిసింది. తమ వద్దనున్న పందెం కోళ్ల వివరాలను కొందరు ఫేస్‌బుక్, వాట్సాప్‌లో పెట్టి వాటి వయస్సు, ఎన్ని పందేలు గెలిచిందనే వివరాలను అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నారు. ఈ విధంగా విక్రయించిన వాటిని పార్శిల్ చేయడానికి కూడా ఒక రేటు ఫిక్స్ చేసి బస్సులు, ఆటోలు, వ్యాన్లలో పంపిస్తున్నారు. అక్కడి వారు ఫోన్ ద్వారా సంప్రదించి ఎక్కడకు ఏ సమయానికి కోళ్లు చేరుకుంటాయనేది తెలుసుకుని రిసీవ్ చేసుకుంటున్నారు. ఇలా మొత్తం వ్యవహారం ఆన్‌లైన్ ద్వారానే సాగిపోతోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి.

డిమాండున్న కోళ్లు

పందెం కోళ్లలో అత్యధికంగా కోడి నెమలి, అబ్రాస్, రసంగి, ఎర్ర డేగ, కక్కెర వంటి రకాలకు మంచి డిమాండ్ ఉంది. సైజు, రంగు, జాతిని బట్టి వీటిని దాదాపు రూ.2 లక్షల వరకు విక్రయిస్తున్నారు.

ఆఫర్లతో ఆకర్షణ

కోడి పందేల్లో ఇటీవల ఆఫర్లూ ప్రకటిస్తున్నారు. వరుసగా ఐదు పందేలు నెగ్గితే ద్విచక్ర వాహనం ఇస్తున్నారు. గత ఏడాది వరుసగా పందెం కొట్టి వాహనాలు గెలుచుకున్న వారు ఉన్నారని సమాచారం. ఫలితంగా నిర్వాహకుల మధ్య గట్టి పోటీ ఏర్పడింది.

నాదనీరాజనం కార్యక్రమాల వేళల మార్పు



నాదనీరాజనం వేదికపై మీనాక్షి సోమసుందరం బృందం వీణవాయిద్య కచేరి

తిరుమల, జనవరి2(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సంగీత, నృత్య కార్యక్రమాల సమయాన్ని టీటీడీ మార్చింది. గతంలో ఈవేదికపై కార్యక్రమాలన్నీ సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు జరిగేవి. పారాయణాల పేరుతో వీటిని మధ్యాహ్నం 3.10 నుంచి 4.30 గంటలకు మార్చారు. ఈ సమయం కళాకారులకు ఇబ్బందిగా మారడంతో పాటు భక్తులెవ్వరు ఉండటంలేదరు. ఫలితంగా ప్రోత్సాహం కరువైంది. ఈ విషయాలను ఇటీవల 'కళతప్పిన నాదనీరాజనం' శీర్షికన ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. దీంతో అధికారులు స్పందించి పాత విధానంలో సాయంత్రం 6 నుంచి 7 గంటలకు కార్యక్రమాల నిర్వహణను మార్చారు. గురువారం సాయంత్రం తమిళనాడుకు చెందిన మీనాక్షి సోమసుందరం బృందం నాదనీరాజనం వేదికపై వీణ వాయిద్య కచేరి భక్తులను ఆకట్టుకుంది.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

లా, బీఈడీ అడ్మిషన్లకు
రిజిస్ట్రేషన్ గడువు పెంపు

అమరావతి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): లా, బీఈడీ కోర్సుల్లో అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ల గడువును ఈనెల 5 వరకు పొడిగించినట్లు ఉన్నత విద్యామండలి ఓ ప్రకటనలో తెలిపింది. యూనివర్సిటీల్లో స్పాట్ అడ్మిషన్లు, ప్రైవేటు లా, బీఈడీ కాలేజీల్లో కేటగిరీ బీ అడ్మిషన్లకు ఈ గడువు వర్తిస్తుందని తెలిపింది. అభ్యర్థుల వినతి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇకపై ఎలాంటి పొడిగింపు ఉండదని స్పష్టం చేసింది.

కేజీబీవీ ట్రైనర్లకు శిక్షణ ప్రారంభం

అమరావతి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): 'టీచింగ్ అనేది వృత్తి కాదని, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకత్వం చేసే బాధ్యత' అని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం విజయవాడలోని లయోలా కాలేజీలో ఆయన ప్రారంభించారు. కేజీబీవీ టీచర్లు బాలికల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని, బాలికలకు భద్రత, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తారన్నారు. ఈ శిక్షణా సదస్సు నుంచి మెరుగైన బోధనా విధానాలు నేర్చుకుని, కేజీబీవీల్లో నాణ్యమైన విద్యనందించాలని కోరారు. కార్యక్రమంలో కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన శనివారం మెనూ మార్పు

అమరావతి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకంలో శనివారం అందించే ఆహారం మెనూను సవరిస్తూ మధ్యాహ్న భోజనం పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుత మెనూ ప్రకారం శనివారం రోజున విద్యార్థులకు ఆకు కూర అన్నం(పాలకూర, కొత్తిమీర, కరివేపాకు, పుదీనా), పప్పుచారు, స్వీట్ పొంగల్, రాగి జావ ఇస్తున్నారు. ఇక నుంచి ఆకు కూర అన్నం స్థానంలో సాధారణ అన్నం పెట్టి, స్థానికంగా అందుబాటులో ఉండే కూరగాయలతో కూర, స్వీట్ పొంగల్, రాగి జావ అందించాలని ఆదేశించారు.

30 శాతం ఐఆర్ ప్రకటించాలి: ఆపస్

అమరావతి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల అంశాలను ప్రస్తావించకపోవడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అధ్యక్షుడు ఎస్.బాలాజీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా.. ఇంతవరకు రూ.25 వేల కోట్ల బకాయిలు, ఐఆర్, డీఏ, 12వ పీఆర్ అంశాలపై సానుకూల ప్రకటనలు లేవన్నారు. ప్రతి నెలా రెండుసార్లు క్యాబినెట్ సమావేశాలు జరుగుతున్నా.. ఉద్యోగుల అంశాలపై చర్చ జరగట్లేదన్నారు. సంక్రాంతి కానుకగా 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

షార్ ఎంఎస్ఏ డీడీగా గోపీకృష్ణ

సూళ్లూరుపేట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ ఏరియా (ఎంఎస్ఏ) డీడీగా గోపికృష్ణ నియమితులయ్యారు. ఎంఎస్ఏ గ్రూపు డైరెక్టర్ ఉన్న ఈయన్ను పదోన్నతిపై డీడీగా నియమించారు. అదేవిధంగా షార్‌లో సాలిడ్ మోటారు ప్రిపరేషన్, ఎన్విరాన్‌మెంటల్ టెస్టింగ్ ఫెసిలిటీ (ఎస్ఎంటీఈటీఎఫ్) డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ శంకరన్‌ను వాల్ఫ్ (వీఏఎల్ఎఫ్) డీడీగా నియమించారు. ఈ మేరకు బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిసింది. వీరు మరో నాలుగు రోజుల్లో బాధ్యతలు తీసుకోనున్నారు.

నేదురుమల్లి సహా వైసీపీ నేతలపై కేసు నమోదు

వెంకటగిరి/వెంకటగిరిటౌన్, జనవరి 2: (ఆంధ్రజ్యోతి): వెంకటగిరిలో గత నెల 27వ తేదీన వైసీపీ నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో తనపై కొంతమంది ఆ పార్టీ నాయకులు దౌర్జన్యం చేశారంటూ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సీసీ నాయుడు గత నెల 31న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వెంకటగిరి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డితో పాటు ఆ పార్టీకి చెందిన అల్లం సాయి, అల్లం సుబ్బు, ఏవీ నాగార్జున, నర్రావుల వేణుగోపాల్ నాయుడు, చింతల శ్రీనివాసులు రెడ్డి, ముప్పాళ్ల మునికృష్ణ, ఎం.శ్రీనివాసులు, మస్తాన్ రెడ్డి, నాగేంద్ర, కోమల వెంకటయ్య, బత్తల సాయిలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా, తమపై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ కేసులపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

● 1200 ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు పూర్తి

నేడు నారావారిపల్లెలో మెగా జాబ్ మేళా



జాబ్ మేళాలో అభ్యర్థుల కోసం కుర్చీల ఏర్పాటు

చంద్రగిరి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నారావారిపల్లెలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇందులో 1200 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. ఆన్‌లైన్ ద్వారా 1800 మంది దరఖాస్తు చేసుకొన్నట్లు అధికారులు తెలిపారు. ఆఫ్‌లైన్ ద్వారా కూడా నిరుద్యోగులు వచ్చే అవకాశాలు ఉందన్నారు. టీటీడీ కల్యాణ మండపంలో జాబ్‌మేళా జరుగుతుంది. ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనలతో డీపీవో సుశీలాదేవి పర్యవేక్షణలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లోకనాథం ఏర్పాట్లు చేశారు. 20 కౌంటర్లలో అభ్యర్థుల ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. విజయవాడ, హైదరాబాదు, చెన్నై, బెంగళూరులకు చెందిన ఐటీ, బీపీవో కంపెనీలు, శ్రీసిటీ, గాజుమడ్యం, రేణిగుంట ఈఎంసీ, నాయుడుపేట ఎస్ఈజెడ్ నుంచి పరిశ్రమల మొత్తం 20 కంపెనీల ప్రతినిధులు రానున్నారు. మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. అనుకున్న లక్ష్యాన్ని దాటి అదనంగా 500 మందిని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు వారు చెప్పారు.

మద్యం తాగి తిరుమలకు వచ్చిన
ఇద్దరు డ్రైవర్ల అరెస్ట్



తిరుమల, జనవరి2(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా తిరుమలకు మద్యం సేవించిన వచ్చిన ఇద్దరు డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. న్యూయర్ సందర్భంగా ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్, సిబ్బంది బుధవారం రాత్రి నుంచి గురువారం మధ్యాహ్నం వరకు తిరుమలలోని జీఎస్సీ టోల్‌గేట్ వద్ద తనిఖీలు నిర్వహించారు. అతివేగంగా వస్తున్న రెండు వాహనాలను నిలిపి డ్రైవర్లు శేఖర్, శంకర్‌ను బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీ చేశారు. వారు మద్యం తాగి వచ్చినట్లు నిర్ధారణ అయింది. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వాహనాలను తిరుమలకు శాశ్వతంగా రాకుండా సీజ్ చేశారు. మద్యం తాగి తిరుమలకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం



తిరుమల, జనవరి2(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.10 లక్షలు విరాళం అందింది. తిరుపతికి చెందిన కుప్పాల గిరిధర్ కుమార్ ఈ విరాళాన్ని అందజేశారు. తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి చెక్‌ను అందజేసి ప్రాణదానం ట్రస్టుకు వినియోగించాలని కోరారు.

← కుటుంబ సభ్యులతో విరాళాన్ని అందజేస్తున్న గిరిధర్

గో ఆధార్ మజల్స్ యాప్ ప్రారంభం



చంద్రగిరి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నారావారిపల్లెలో గురువారం 'గో ఆధార్ మజల్స్' యాప్‌ను జిల్లా పశుసంవర్ధనశాఖాధికారి డాక్టర్ రవికుమార్ ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మజుల్స్‌ను క్యాప్చర్ చేసి, అందులో పశువుల యజమాని పేరు, ఆధార్, సెల్‌ఫోన్ నెంబర్లను నమోదు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాడి రైతులు తమ పశువులను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. కార్యక్రమంలో డీడీ డాక్టర్ ఉమామహేశ్వరి, అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులకు 329 అర్జీలు

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 2(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులకు గురువారం 329 అర్జీలు అందాయి. 49 గ్రామసభల్లో వచ్చిన ఈ అర్జీల్లో ఇంటి స్థలాలపై 19, అసైన్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ 8, మీసేవ గ్రీవెన్స్(రెవెన్యూ)పై 5, క్యాస్ట్ వెరిఫికేషన్ 2, రీసర్వే 29, ల్యాండ్ గ్రాబింగ్ 1, ఆర్‌వోఆర్‌పై 158, ఇతర విషయాలకు సంబంధించి 99 ఉన్నాయి. అందులో 155 అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరించారు. మిగిలిన వాటిని నిర్ణీత కాల పరిమితిలోపు అధికారులు పరిష్కరిస్తారని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.




తూగుండ్రం వద్ద పొలాల్లో.. - దళవాయిపల్లె నుంచి కాళేపల్లెకు వెళ్లే దారిలో..

కమ్మేసిన పొగమంచు

చలి వాతావరణంతో ఇబ్బంది పడుతున్న పిల్లలు, వృద్ధులు

గంగాధరనెల్లూరు, జనవరి2(ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరు మండలంలో కొన్నిరోజులుగా పొగమంచు కమ్మేసింది. దీనివల్ల రోజూ సాయంత్రం ఆరు నుంచి మరుసటిరోజు ఉదయం ఎనిమిది గంటల వరకు చలి వాతావరణం ఉంటోంది. పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

4న జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

సోమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కందూరు ఉన్నత పాఠశాలలో ఈనెల 4న ఉమ్మడి జిల్లాల జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక జరుగుతున్నట్లు జిల్లా టెన్నికాయిట్ కార్యదర్శి, పీడీ చిన్నప్ప తెలిపారు. ఎంపిక పోటీలకు వచ్చే బాలబాలికలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులతో హాజరు కావాలన్నారు. 2006 ఏప్రిల్ 1 తరువాత పుట్టిన బాలబాలికలు అర్హులని.. 4న మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన జట్లు ఈనెల 11, 12 తేదీలలో శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనవచ్చని జిల్లా టెన్నికాయిట్ కార్యదర్శి చిన్నప్ప తెలిపారు.

స్టాఫ్ నర్సుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కడప జోన్-4 పరిధిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు 150 మంది స్టాఫ్‌నర్సుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ రామగిడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు, ఇతర వివరాలకు http://cfw.ap.gov.in/ వెబ్‌సైట్ చూడాలన్నారు. దరఖాస్తులను శుక్రవారం నుంచి ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు కడపలోని ప్రాంతీయ సంచాలకుల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

భూవిలువల సవరణపై 23వరకు అభ్యంతరాల స్వీకరణ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని భూములు, నిర్మాణాల రిజిస్ట్రేషన్ విలువల సవరణపై ఈనెల 23వ తేదీవరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించనున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. మునిశంకరయ్య గురువారం తెలిపారు. ఇటీవల విడుదలైన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం అమలులో ఉన్న భూవిలువలను రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారుల సమన్వయంతో సవరణ చేస్తున్నట్లు వివరించారు. సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లో ఈనెల 18వ తేదీన ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. వీటిపై అభ్యంతరాలు, సూచనలు ఈనెల 23వ తేదీవరకు స్వీకరిస్తామన్నారు. సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు ఫిబ్రవరి ఒకటో తేదీనుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.

రెవెన్యూ సదస్సులకు 9,677 అర్జీలు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గతనెల ఆరు నుంచి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు అర్జీలు వెల్లువలా వస్తున్నాయి. గురువారం నాటికి 9,677 అర్జీలు రాగా, వాటిలో 226 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. 822 రెవెన్యూ గ్రామాలకుగాను 681 చోట్ల సదస్సులు పూర్తయ్యాయి. 30,865 మంది రైతులు హాజరై అర్జీలు అందజేశారు.

చుక్కావారిపల్లెలో రాతి కూసాలు ధ్వంసం

● నూర్పిడిలోని వడ్లను తిన్న ఏనుగులు



ఏనుగులు ధ్వంసం చేసిన రాతి కూసాలు

చౌడేపల్లె, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పందిళ్ళపల్లె పంచాయతీలోని చుక్కావారిపల్లెలో రైతులు వెంకటరాజు, వెంకటేసు, శ్రీనివాసులు వరి సాగు చేశారు. వడ్లు నూర్పిడి చేసి పొలం వద్ద బండపై టార్పాలిన్ పట్టపై సుమారు 40 మూటల వడ్లు ఆరబెట్టారు. ఈక్రమంలో 4 ఏనుగులు పొలం సరిహద్దులో ఏర్పాటు చేసిన కంచెను, రాతి కూసాలను ధ్వంసం చేసి చేతికందిన పంటను పూర్తిగా ఆరగించాయి. రైతులు ఆందోళనలో పడ్డారు.

టమోటా పంటను తొక్కేసిన ఒంటరి ఏనుగు





తొక్కేసిన టమోటా పంట - ధ్వంసమైన ఫెన్సింగ్

బంగారుపాళ్యం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): టమోటా పంటను ఒంటరి ఏనుగు తొక్కి నాశనం చేసింది. బంగారుపాళ్యం మండలంలోని పులిమడుగు సమీపంలోని యాదగిరి గుట్ట వద్ద బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. వెలుతురుచేను పంచాయతీ పులిమడుగుకు చెందిన శ్రీనుకు చెందిన ఎకరం టమోటా పంటను ఒంటరి ఏనుగు తొక్కి నాశనం చేసింది. డ్రిప్ పైపులు, ఫెన్సింగ్ కోసం ఏర్పాటు చేసిన ఎనిమిది రాతి కూసాలను ధ్వంసం చేసింది. నిత్యం తమ ప్రాంతంలో ఏనుగుల దాడి జరుగుతూనే ఉందని రైతులు తెలిపారు. అయినా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.

తిరుమలలో ఎర్రచందనం పట్టివేత

● ఫారెస్ట్ విభాగం అదుపులో డ్రైవర్



కారులో ఎర్రచందనం దుంగలు

తిరుమల, జనవరి 2(ఆంధ్రజ్యోతి): అత్యంత నిఘా కలిగిన తిరుమల నుంచి ఎర్రచందనం తరలిస్తున్న ఓ వ్యక్తిని ఫారెస్ట్ విభాగం గురువారం అదుపులోకి తీసుకుంది. ముందస్తు సమాచారంతో గురువారం సాయంత్రం ఫారెస్ట్ విభాగం అధికారులు, సిబ్బంది శిలాతోరణం చెక్‌పోస్ట్ వద్ద నిఘా పెట్టారు. సాయంత్రం 6 గంటల సమయంలో అడవి నుంచి శిలాతోరణం మార్గంలో వస్తున్న ఓ కారును తనిఖీ చేశారు. చిన్నపాటి ఎర్రచందనం దుంగలు కనిపించాయి. విజిలెన్స్ సిబ్బంది సహకారంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ సహా ఎర్రచందనాన్ని తిరుపతికి తరలించారు. పట్టుబడిన 20 ఎర్రచందనం దుంగలు (536 కిలోలు) సుమారు రూ.21లక్షలు ఉండొచ్చని అంచనా. కాగా, తిరుమల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా కొన్నేళ్లుగా తగ్గినట్టు అనిపించినా, ఇటీవల మళ్లీ మొదలైంది.




నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ఎస్జీబీ నూతన ప్రధాన కార్యాలయం ప్రారంభం

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరంలోని వేలూరు రోడ్డులో సప్తగిరి గ్రామీణ బ్యాంకు (ఎస్జీబీ) నూతన ప్రధాన కార్యాలయాన్ని ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శివ్ భజరంగ్ సింగ్‌తో కలిసి కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఏవీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి తమ బ్యాంకు గణనీయ కృషి చేస్తోందని చెప్పారు. 25వేలచదరపు అడుగుల విస్తీర్ణంలో మూడంతస్తులతో బ్యాంకు ప్రధాన కార్యాలయానికి సొంత భవనం నిర్మించామన్నారు. జిల్లాలో వందకుపైగా బ్రాంచ్‌లతో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జీజేఎం ట్రస్టు అధినేత గురజాల చెన్నకేశవులు నాయుడు, ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్లు వి.చంద్రశేఖరన్, డి. ప్రభాకరన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి.రామకృష్ణ, నగర ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యంలో తక్కువ తూకం

ఎండీయూ ఆపరేటర్‌పై కేసు నమోదు

పెనుమూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ప్రభుత్వం నెలనెలా సరఫరా చేసే బియ్యం పంపిణీలో తూకం తక్కువగా ఉండటంతో ఎండీయూ ఆపరేటర్‌పై కేసు నమోదు చేశారు. పెనుమూరులో గురువారం చెక్‌పోస్టు వద్ద ప్రజలకు ఎండీయూ వాహనంలో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ సమయంలో తూనికల అధికారుల తనిఖీల్లో భాగంగా ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్ ఆ వాహనంలో తూకాలను తనిఖీ చేశారు. ప్రతి 15 కిలోలకు 500 గ్రాములు తక్కువ ఉండటంతో ఆపరేటర్‌పై కేసు నమోదు చేశారు.

నేను మాత్రం ఏమి చేయగలను: ఆపరేటర్

డీలర్ నుంచే బియ్యం తక్కువ తూకం వస్తుందని.. తాను మాత్రం ఏమి చేయగలనని అధికారితో ఆపరేటర్ మొరపెట్టుకున్నాడు. ఇదిలా ఉంటే.. తమకు వచ్చే స్టాకులోనూ తూకం తక్కువగా ఉంటోందని పలువురు డీలర్లు చెబుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



ఎండీయూ వాహనం వద్ద అధికారులు

మూడో రోజుకు 'కానిస్టేబుల్' ఎంపిక ప్రక్రియ




లాంగ్‌జంప్ చేస్తున్న అభ్యర్థి - అభ్యర్థి ఛాతీ కొలతలు తీస్తుండగా పర్యవేక్షిస్తున్న ఎస్పీ మణికంఠ

చిత్తూరు అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మూడో రోజు కూడా చిత్తూరు పోలీసు పరేడ్ మైదానంలో కొనసాగింది. గురువారం 599 మంది అభ్యర్థులకు గాను 294 మంది హాజరవగా.. 163 మంది అర్హత సాధించారు. ఉదయం 394 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన, ఫిజికల్ మెజర్మెంట్‌లో భాగంగా ఎత్తు, ఛాతీ కొలతలు తీయగా 163 మంది రాత పరీక్షకు అర్హత సాధించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు బయోమెట్రిక్ అథెంటిఫికేషన్, ఫిజికల్ మెజర్మెంట్‌లో భాగంగా 1600 మీటర్ల పరుగుపందెం, 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఈ మూడ్రోజులపాటు 1799 మంది అభ్యర్థులకుగాను 1173 మంది హాజరవగా, 477 మంది రాత పరీక్షకు అర్హత సాధించారు. ఎస్పీ మణికంఠ పర్యవేక్షణలో ఎంపిక ప్రక్రియ జరిగింది. ఏఆర్ ఏఎస్పీ శివానంద కిశోర్, టౌన్ డీఎస్పీ సాయినాథ్, ఏఆర్ డీఎస్పీలు చిన్నికృష్ణ, మహబూబ్ బాష, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

నేడు మహిళా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ : శుక్రవారం ప్రత్యేకంగా మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య, సామర్థ్య పరీక్షలు నిర్వహించనున్నారు. 495 మంది హాజరు కావాల్సి ఉంది. వీరికోసం ఒక మహిళా డీఎస్పీ, ఓ మహిళా సీఐ, ఐదుగురు మహిళా ఎస్‌ఐలు, తొమ్మిది మంది మహిళా ఏఎస్‌ఐలు, 35 మంది మహిళా కానిస్టేబుళ్లు, ఎనిమిది మంది మహిళా హోంగార్డులను నియమించారు.

రోగులపట్ల సేవా దృక్పథంతో పనిచేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచన



విజలాపురం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ సుధారాణి

కుప్పం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీలకు వచ్చే రోగులపట్ల సేవా దృక్పథంతో పనిచేయాలని, వారికి అవసరమైన ఆరోగ్య సేవలు సానుకూల దృక్పథంతో అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధారాణి వైద్యులకు సూచించారు. కుప్పం నియోజకవర్గంలోని కంగుంది, రామకుప్పం,విజలాపురం పీహెచ్‌సీలను గురువారం ఆమె తనిఖీ చేశారు. పీహెచ్‌సీలలో అవసరమైన వైద్య పరికకరాలు, ఉపయోగించే తీరు, ఉండాల్సిన సిబ్బంది, డెలివరీల ప్రాముఖ్యత, రక్తపరీక్షల విధానం, మందుల నిల్వలు, వ్యాక్సిన్ల నిర్వహణ వంటి అన్ని అంశాలపై రికార్డులు పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో పీహెచ్‌సీల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 5 నుంచి 7వ తేదీదాకా ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన నేపథ్యంలో ప్రతి పీహెచ్‌సీలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి లోపం లేకుండా రోగులకు వైద్య సేవలు అందాలన్నారు. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటప్రసాద్, కుప్పం ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డీబీసీఎస్ డాక్టర్ అర్పిత, మలేరియా అధికారి డాక్టర్ అనిల్‌కుమార్, ఏపీడీమియాలజిస్ట్ శ్రీవాణి, డెమో జయరాయుడు తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ కిక్కు

మూడ్రోజుల్లో రూ.7.18 కోట్ల మద్యం తాగేశారు

చిత్తూరు సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా పండుగలు, పబ్బాలు వస్తున్నాయంటే మందుబాబుల సందడి ఉంటుంది. ఇక కొత్త సంవత్సరం అంటే చెప్పాల్సిన పనిలేదు. కొత్త ఏడాది ప్రారంభానికి రెండ్రోజుల ముందు నుంచే మత్తులో మునిగి తేలారు. మూడ్రోజులపాటు మద్యం దుకాణాలు, బార్లు కిక్కిరిసాయి. ఈవెంట్లు జరిగే ప్రాంతాల్లోనూ పూటుగా తాగి చిందులేశారు. మూడ్రోజుల్లో ఏకంగా రూ.7.18 కోట్ల మద్యాన్ని తాగేశారు. జిల్లాలో 105 మద్యం దుకాణాలు, 7 బార్లు ఉన్నాయి. వీటి పరిధిలో డిసెంబరు 30న 4628 కేసుల మద్యం, 2237 కేసుల బీరు, 31న 3611 కేసుల మద్యం, 1602 కేసుల బీరు, జనవరి ఒకటో తేదీన 1125 కేసుల మద్యం, 227 కేసుల బీరు కొనుగోలు జరిగింది.

సాయంత్రం 4.30 గంటలకే తాళం వేస్తారా?

సచివాలయ సిబ్బందిపై ఎంపీడీవో ఆగ్రహం



తాళం వేసిన గేటు వద్ద ఎంపీడీవో రమణప్రకాష్

విజయపురం,జనవరి2(ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది విధులకు డుమ్మా కొట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని ఎంపీడీవో రమణప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయపురం మండలంలోని శ్రీహరిపురం సచివాలయాన్ని సాయంత్రం 4.30గంటలకు తనిఖీ చేయడానికి వెళ్లారు. అప్పటికే కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో ఆయన మండిపడ్డారు. గతంలో సమయ పాలన పాటించాలని పలుమార్లు హెచ్చరించినా సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావడం లేదని ధ్వజమెత్తారు. ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హౌసింగ్ ఇన్‌చార్జి పీడీగా గోపాల్ నాయక్



గోపాల్ నాయక్‌ను సత్కరిస్తున్న అవుట్ సోర్సింగ్ నాయకులు

చిత్తూరు సెంట్రల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ జిల్లా ఇన్‌చార్జ్ పీడీగా గోపాల్‌నాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న పీడీ పద్మనాభంకు చీఫ్ ఇంజనీర్‌గా పదోన్నతి రావడంతో పీలేరు రెగ్యులర్ ఈఈగా పనిచేస్తున్న గోపాల్ నాయక్‌ను నియమించారు. గురువారం గోపాల్‌నాయక్‌ను అవుట్ సోర్సింగ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనంజయ, జనరల్ సెక్రటరీ కనకరాజులు, నేతలు గీత, మాధవ, గోవిందస్వామి, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

పీఎంఎఫ్‌ఎంఈ రిసోర్స్ పర్సన్ల ఎంపిక

చిత్తూరు సెంట్రల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ పథకం (పీఎంఎఫ్‌ఎంఈ) అమలుకు మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్ల (ఆర్‌పీల) ఎంపిక చేపట్టనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఏపీ (సీడాక్) ఆధ్వర్యంలో 31 మండలాల్లో ఆర్‌పీల ఎంపిక ఉంటుందన్నారు. తెలుగు కంప్యూటర్ పరిజ్ఞానం, క్షేత్ర స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అవగాహన కల్పించగలిగే 21-30 మధ్య యువతీ, యువకులతోపాటు ట్రాన్స్‌జెండర్లు కూడా అర్హులన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక ఉంటుందన్నారు. అర్హులైన వారికి నెలకు రూ.10వేల ప్రోత్సాహకం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వనున్నట్లు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల ఐదో తేదీలోపు 99635 61755, 95810 41026, 94418 72140 నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

రెండు రైళ్ల రద్దు

తిరుపతి(ఆటోనగర్), జనవరి2 (ఆంధ్రజ్యోతి): తిరుపతి- జమ్ముతావి మధ్య నడుస్తున్న రైళ్ల(22705- 22706)ను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్తన్ రైల్వేలో జాతీయ రైలు మార్గం మరమ్మతుల కారణంగా ఈ నెల 7, 19 తేదీల్లో ఈ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

యాజమాన్య నిర్లక్ష్యమే కారణమా?

● స్టీల్ ఫ్యాక్టరీ అగ్ని ప్రమాదంలో ఒకరి మృతి ● చికిత్స పొందుతున్న మరో ఐదుగురు ● ఘటనపై ఆరా తీసిన మంత్రి సుభాష్







చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పెళ్లకూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): యాజమాన్య నిర్లక్ష్యమే స్టీల్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదానికి కారణమన్న విమర్శలు తలెత్తుతున్నాయి. అక్కడి పరిణామాలను పరిశీలించాక పలువురు ఇదే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఫర్నేస్ బాయిలర్ ఒత్తిడికి గురై పేలడంతో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారు. వీరిని నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో గురువారం చెన్నైకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సిపాయిలాల్ (30) మృతిచెందారు. మిగతా ఐదుగురు చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే. కాగా, ఫర్నేస్ బాయిలర్‌లో సామర్థ్యానికి మించి ఒత్తిడి తెచ్చినట్లుగా చెబుతున్నారు. దాంతో పాటు బాయిలర్ ఫర్నేస్ కాయిల్‌లో నుంచి ఆయిల్ లీకవుతున్నా పట్టించుకోలేదని తెలిసింది. ఇలా నిర్లక్ష్యంగా ఉండటం వల్లే మంటలు చెలరేగి బాయిలర్ పేలిపోవడానికి కారణమైందని సమాచారం. ఈ ప్రమాద సమయంలో 12 మంది వరకు అక్కడ విధుల్లో ఉన్నట్లు తెలిసింది. ప్రమాదంపై అధికారులు పూర్తి సమాచారం రాబట్టేందుకు ఇక్కడి సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించారు.

ప్రమాదాన్ని చిన్నదిగా చూపే యత్నం

గతంలోనూ ఇక్కడ పలు ప్రమాదాలు జరిగినా బయటకు పొక్కనివ్వలేదని స్థానికులు అంటున్నారు. కార్మికులంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో బయట పడలేదు. బుధవారం అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరిగినా అది చాలా చిన్న ప్రమాదమే అన్నట్లుగా చిత్రించేందుకు యాజమాన్యం ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. సహాయక చర్యల్లో పాలు పంచుకునేందుకు చుట్టుపక్కల స్థానికులు ముందుకొచ్చినా లోపలకు అనుమతించకపోవడం ఈ ఆరోపణలకు బలం చేకూరుతోంది. భద్రతా చర్యల్లోనూ నిర్లక్ష్యంగా ఉన్నారన్న ఆరోపణలున్నాయి.

రోగులకు అందుబాటులో వైద్యసేవలు



వైద్యులకు సూచనలిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిణి సుధారాణి

రామకుప్పం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిణి సుధారాణి సూచించారు. గురువారం ఆమె రామకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని.. వైద్యులు, వైద్య సిబ్బంది తమ విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావడమే కాకుండా ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో మలేరియా, క్షయ నివారణ జిల్లా అధికారులు అనిల్, వెంకటప్రసాద్, కంగుంది, రామకుప్పం వైద్యాధికారులు హరినాథరెడ్డి, లోకేష్, దీప తదితరులు పాల్గొన్నారు.

నగదు స్వాహాపై పోలీసులకు ఫిర్యాదు

సోమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం వడ్డిపల్లె భారతంమిట్టకు చెందిన పెద్దమ్మతల్లి మహిళా సంఘానికి చెందిన సభ్యురాలు ఉషారాణి రూ.3,39,175 స్వాహా చేసిందని సంఘ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే గతంలో రెండు పర్యాయాలు స్పందనలో ఫిర్యాదు చేశామని వాపోయారు. గ్రూపులోని పది మందిలో ఉషారాణి ఒక్కటే చదువుకున్న మహిళా సభ్యురాలని.. మిగిలిన సభ్యులు నిరక్షరాస్యులన్నారు. గత కొన్నేళ్లుగా గ్రూపు లావాదేవీలు, నెలనెలా సభ్యుల నుంచి నగదు వసూలు చేసి బ్యాంకులో జమ చేయడం ఉషారాణి చేసేదని.. మహిళా సభ్యుల నుంచి వసూలు చేసిన నగదును సక్రమంగా బ్యాంకులో కట్టకుండా సొంతానికి కొంత నగదును వాడుకుందని తెలిపారు. కొన్ని నెలలుగా ఇలా రూ. 3,39,175 నగదును స్వాహా చేసినట్లు మహిళా సభ్యులు గుర్తించారు. బ్యాంకు నుంచి సభ్యులకు నోటీసులు అందడం.. కంతులు సక్రమంగా కట్టడం లేదని బ్యాంకు సభ్యులకు రుణాలు ఇవ్వడం మానేశారు. ఈక్రమంలోనే వెలుగు కార్యాలయంలో, అప్పటి మంత్రి పెద్దిరెడ్డికి, జిల్లా అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేశారు. స్వాహా చేసిన నగదు వసూలు కాకపోవడంతో మళ్లీ సోమల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యుదాఘాతంతో టీడీపీ కార్యకర్త మృతి



మృతదేహానికి నివాళులర్పిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

కల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ చిన్నబెస్తపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త గూడూరు గురుప్రసాద్ (19) గురువారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. తన ఇంటి వద్ద ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో అస్వస్థతకు గురయ్యాడు. స్థానికులు స్పందించి ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందాడు. సమాచారం అందుకున్న పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి గురుప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి టీడీపీ జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం మృతుడి తండ్రి రెడ్డెప్పను ఓదార్చారు. ఆయనతోపాటు డీపీ నాయకులు కుమార్‌రెడ్డి, ధనంజయనాయుడు, మురళీధర్‌నాయుడు, మహేష్, నారాయణస్వామినాయుడు, యర్రయ్య, ప్రభాకర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

●మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

అయ్యావాండ్లపల్లి పంచాయతీ జ్యోతినగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త వెంకట్రమణ తల్లి అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. దీంతో నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాలతో టీడీపీ నాయకులు కుమార్‌రెడ్డి, రమేష్, మహేష్ తదితరులు మృతదేహాన్ని సందర్శించారు. మృతురాలి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో మాధుసూదన్‌రెడ్డి

రొంపిచెర్ల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే ప్రభుత్వం ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహించారని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం రొంపిచెర్లలో సర్పంచ్ ఆర్.ఇబ్రహీం ఖాన్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. సమావేశంలో ఈవో సత్యంరెడ్డి, కార్యదర్శి దశరథశేఖర్‌రెడ్డి, హౌసింగ్ ఇన్‌స్పెక్టరు మస్తానమ్మ, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న రామనాథంనాయుడు

కల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు రామనాథంనాయుడు తెలిపారు. పులిచెర్ల మండలం రాయవారిపల్లి పంచాయతీ మేడికొండవారిపల్లిలో గురువారం భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మార్కొండయ్య, ఆర్ఐ దొరస్వామి, టీడీపీ నాయకులు గోపినాయుడు, నాగరాజనాయుడు, శ్రీనివాసులునాయుడు, రవి, పార్థసారథినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడికి గాయాలు

పుంగనూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు- పలమనేరు మార్గంలోని క్రాస్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో పెద్దపంజాణి మండలం తులసిమునెమ్మ గుడి గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్(32) గాయపడ్డారు. చౌడేపల్లె మండలం విజయవాణి పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు. ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా పట్టణ సమీపంలోని నక్కబండకు చెందిన వినోద్ ద్విచక్రవాహనంలో పలమనేరు వైపు వెళుతూ బైపాస్ క్రాస్‌లో ఢీకొన్నారు. ప్రమాదంలో అరుణ్‌కుమార్ గాయపడగా వినోద్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు



ఇద్దరి అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

పుంగనూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పుంగనూరు ఎక్సైజ్ సీఐ సురేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం పెద్దపంజాణి మండలం పెద్దరికుంట క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చౌడేపల్లె మండలం పీఎల్.కొత్తూరుకు చెందిన ప్రేమ్‌నాథ్ ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు ఆయన తెలిపారు. గల్లావారిపల్లెకు చెందిన శ్రీరాములు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే చౌడేపల్లె మండలం పాపిశెట్టిపల్లెకు చెందిన నరసింహరాజు మద్యం విక్రయిస్తూ పట్టుబడినట్లు ఆయన వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునరుద్ధరణ



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

రామకుప్పం, జనవరి 2(ఆంధ్రజ్యోతి): పదిహేనేళ్ల క్రితం ఆగిపోయిన రామకుప్పం నుంచి బందార్లపల్లె, బగళనత్తం, కోట్లగూరు మీదుగా వి.కోట బస్సు సర్వీసును ఎట్టకేలకు పునరుద్ధరించారు. ఈ బస్సు సర్వీసు ఆగిపోవడంతో మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలతోపాటు విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు. టీడీపీ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, బందార్లపల్లె అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి విషయాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ చొరవతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసు పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. గురువారం కోట్లగూరు గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బస్సు సర్వీసును ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కుప్పం మేనేజర్ గోపీనాథ్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ సీతాపతి, నేతలు కన్నన్, గంట్లరెడ్డి, గజేంద్ర, వెంకటరమణ, విజయ్‌కుమార్‌రెడ్డి, నియాజ్, బాలరాజు, సుబ్రీ, కోదండరెడ్డి, బ్రహ్మానందం, అల్లీశీన, మురళీమోహన్, రాధప్ప, త్యాగరాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావానికి
రూ.2.50 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న ఎన్వీఆర్ ట్రస్టు వ్యవస్థాపకుడు వేణుగోపాల్‌రెడ్డి

పుంగనూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారానికి మద్దతుగా రూ2.50 లక్షలు ఎన్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు. గురువారం తన స్వగృహంలో హిందూ జాగరణ సమితి, విశ్వ హిందూ పరిషత్ సభ్యులకు ప్రయాణార్థం ఖర్చులకు రుణాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శివకుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కొడుకు వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు



చౌడేపల్లె, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కొడుకుతోపాటు కోడలు వేధిస్తున్నార ని అంకుతోటపల్లెకు చెందిన చిన్నపరెడ్డి భార్య రాజమ్మ (80) గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమకు న్యాయం చేయాలని కోరింది.

దర్జాగా.. కబ్జా..!



ఆక్రమణతో కుచించుకుపోయిన గౌనికుంట చెరువు

- విచ్చలవిడిగా గౌనికుంట చెరువులో విక్రయాలు
- తమిళనాడు వ్యక్తుల చేతుల్లో నకిలీ డి-పట్టాలు
- రెవెన్యూ సదస్సులో గ్రామస్థుల ఫిర్యాదు





గుండ్లసాగరం గౌనికుంట భూమిలో అక్రమంగా నిర్మించుకున్న షెడ్డు

గుడుపల్లె, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గుడుపల్లె మండలంలో నకిలీ పట్టాల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. అక్రమ సంపాదనే లక్ష్యంగా గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు అక్రమార్కులు నకిలీ డి-పట్టాలను సృష్టించి అమాయక ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. గత నెలలో కోటచెంబగిరికి చెందిన జగదీష్ కొన్ని నకిలీ డి-పట్టాలు సృష్టించి రైతులకు భారీ మొత్తానికి విక్రయించి పట్టుబడ్డాడు. అనంతరం కంచుబందార్లపల్లెకు చెందిన మురుగేష్ నకిలీ పట్టాలను సృష్టించి విక్రయిస్తూ పట్టుబడటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అదే తరహాలో గుండ్లసాగరం పంచా

నకిలీ డి-పట్టా

యతీకి కొంత దూరంలో సర్వే నంబర్ 95-1లో 7.98 ఎకరాల్లో గౌనికుంట చెరువు ఉంది. గుడుపల్లె-కుప్పం ప్రధాన రహదారి కుప్పంకు కూతవేట దూరంలో ఈ చెరువు ఉండటంతో అక్కడి వైసీపీ నాయకుడి కన్నుపడింది. ఈ చెరువు పక్కనే తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి భూమి ఉంది. కుప్పంలోని వైసీపీకి చెందిన కొందరు సర్వే నెం.95-4లో ఉన్న 30 సెంట్ల చెరువు భూమికి నకిలీ డి-పట్టాను సృష్టించి పక్కనే ఉన్న తమిళనాడు చెందిన వారికి విక్రయించారు. దీంతో నాయకులకు లక్షల్లో డబ్బులు చేతులు మారిందని తెలిసింది. నకిలీ డి-పట్టాను పొందిన తమిళనాడుకు చెందిన వారు భూమిని, చెరువు మొరవ కాలువను చదునుచేసి ముళ్లకంచెను ఏర్పాటు చేశారు. గ్రామస్థులు చెరువు భూమిని ఆక్రమించుకొన్న వ్యక్తిని ప్రశ్నించడంతో తాను చెరువు భూమి పట్టాను రెవెన్యూ అధికారుల ద్వారా పొందానని రైతులకు తెలిపారన్నారు. గ్రామస్థులు గత ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులకు ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసినా కుప్పానికి చెందిన వైసీపీ నాయకుల అండతో ఫిర్యాదుకు స్పందన లేకుండా పోయిందని ప్రజలు వాపోయారు.

వెంటనే ఆక్రమణలు తొలగిస్తాం



గౌనికుంట చెరువు ఆక్రమణకు గురైనట్లు రెవెన్యూ సదస్సులో గుండ్లసాగరానికి చెందిన రైతుల నుంచి ఫిర్యాదు అందింది. గౌనికుంట చెరువులో నకిలీ డి-పట్టా వ్యవహారంపై విచారణ చేపడుతాం. చెరువు విస్తీర్ణం సర్వే చేయించి ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకుంటాం.

- సీతారామ్, తహసీల్దారు, గుడుపల్లె

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు



చౌడేపల్లెలో యుటీఎఫ్ క్యాలండర్, డైరీల ఆవిష్కరణ



రామకుప్పంలో పీఆర్టీయూ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పుంగనూరు, జనవరి 2(ఆంధ్రజ్యోతి): పుంగనూరులో గురువారం ఎస్టీయూ నాయకులు, ఎంఈవోలు ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 117 జీవో, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆర్ఐ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి, ఉపాధ్యాయ సంఘనాయకులు శ్రీధర్, సుధాకర్, బుడ్డన్న, శ్రీరాములురెడ్డి, నరేంద్ర, వెంకటరెడ్డి, శ్రీనివాసులు, విజయ, భాగ్యమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

●సోమల: రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీలను ఎంఈవోలు కేశవరెడ్డి, శివరత్నమ్మ చేతుల మీదుగా గురువారం సోమల హైస్కూల్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బైలా కమిటీ కన్వీనర్ జి.జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతీశ్వరుడు, ఆర్థిక కార్యదర్శి హరీశ్‌బాబు, ఎస్టీయూ నాయకులు సూర్యప్రకాశ్, రామ మోహన్, భాస్కర్, వసంతకుమార్, సూరజ్, సురేశ్‌బాబు, యశోద, అమృత, జరీనా, పూర్ణిమ, కరుణా నిధి, సోమల, సూరయ్య గారిపల్లె హెచ్ఎంలు హరినాథ్, నిరంజన్ కుమార్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●చౌడేపల్లె: యూటీఎఫ్ డైరీ, క్యాలండర్లను ఎంఈవో కేశవరెడ్డి, తిరుమలమ్మ ఆవిష్కరించారు. గురువారం స్థానిక హైస్కూల్‌లో యూటీఎఫ్ సంఘం సభ్యులతో కలిసి క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

●రామకుప్పం: పీఆర్టీయూ క్యాలెండర్లను గురువారం రామకుప్పంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు పార్టీ నేతలు, పీఆర్టీయు నేతలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ సీతాపతి, ఎంఈవో నారాయణప్ప, నేతలు శంకర్, నందకుమార్, విజయ్‌కుమార్, రామచంద్రన్, మునిరాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు పరిష్కారం



పుంగనూరు: వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాము

సోమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులతోనే భూసమస్యలకు పరిష్కారం జరుగుతుందని తహసీల్దారు బెన్నురాజ్ అన్నారు. గురువారం వల్లిగట్లలో జరిగిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను స్వీకరించి వెంటనే క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, నాయకులు సుబ్బరాయుడు, రెడ్డిమోహన్, రమణయ్య, ఆర్ఐ సుబుక్తుల్లా, మండల సర్వేయర్ షానవాజ్, వీఆర్వో రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

●పుంగనూరు రూరల్: రీ సర్వేతో సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉందని తహసీల్దార్ రాము తెలిపారు. గురువారం మండలంలోని ఏటవాకిలి పంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సమావేశంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో వేణుగోపాల్, టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

● శాంతిపురం: బీ.ఎం. బండపల్లెలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దారు శివయ్య, వీఆర్వో మురళీ, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి పెద్దన్న, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు బీరేష్, బూత్ కన్వీనర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: రీసర్వే పేరుతో రికార్డులు మార్చేసిన అధికారులను ఉద్యోగం నుంచి తొలగించి బాధిత మహిళకు న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు గురువారం మామడుగు రెవెన్యూ సదస్సు వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాలో ప్రజాసంఘాల నాయకులు సురేంద్రనాథ్, ఉమాపతినాయుడు, యోగేష్, వెంకట్రామిరెడ్డి, ఇర్షాద్, లక్ష్మి, శకుంతల, సరోజ తిప్పక్క పాల్గొన్నారు.

మందకృష్ణను విమర్శించడం తగదు



అంబేడ్కర్ సర్కిల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

పుంగనూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నరసింహులు హెచ్చరించారు. గురువారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది మందకృష్ణమాదిగ మనువాద పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని, ఎస్సీలోని ఒక వర్గానికి అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించడం సరికాదన్నారు. ఆయన చేసిన పోరాటాల వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారం జరిగినట్లు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నరసింహులు, నాగభూషణం, ప్రభాకర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, కేశవ, సురేష్, రమణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల మంజూరు హర్షణీయం

సోమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా వితంతు పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేయడం హర్షనీయమని టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు అన్నారు. గురువారం కందూరు, వల్లిగట్ల పంచాయతీలో పలువురు వితంతు మహిళలకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు, సుబ్బరాయుడు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలతో ఘర్షణ

పుంగనూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక లావాదేవీల మధ్య ఇద్దరు ఘర్షణ పడి గాయపడ్డారు. పుంగనూరు పట్టణంలోని ఎన్ఎస్‌పేటకు చెందిన గార్లేయ, నరసింహులు మధ్య ఆర్థిక లావాదేవీలుండగా ఘర్షణ పడ్డారు. ఘర్షణలో ఇద్దరు గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌బీవో ప్రభాకర్

చౌడేపల్లె, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌బీవో ప్రభాకర్ పేర్కొన్నారు. తెళ్ళనీళ్లపల్లె సమీపంలో బుధవారం రాత్రి పులి సంచరించిందని గ్రామస్తులు సమాచారం అందించడంతో గురువారం ఉదయం పులి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. తెళ్ళనీళ్ల పల్లె, యల్లంపల్లె గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ‘అమ్మ ఒడి’ సాయం

చిత్తూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అమ్మఒడి ఆశ్రమం బాసటగా నిలిచింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రవీంద్రను కొందరు వ్యక్తులు చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి వెళ్లిపోయారు. తెలుసుకున్న అమ్మ ఒడి ఆశ్రమ నిర్వాహకుడు పద్మనాభనాయుడు తన బృందంతో వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వివరాలు తెలుసుకుని బంధువులకు సమాచారం ఇచ్చారు. వచ్చేవరకు తన సిబ్బందిని సాయంగా ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ బడుల బలోపేతంలో ఎస్ఎంసీలదే కీలకపాత్ర



పలమనేరులో మాట్లాడుతున్న ఎంఈవో లీలారాణి



కుప్పంలో మాట్లాడుతున్న ఎంఈవో రాజారాం

కల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో పాఠశాల యాజమాన్య కమిటీ కీలకపాత్ర పోషించాలని ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, ఎంఈఓలు శిద్ధరామయ్య, పోకలతాతయ్య తెలిపారు. పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఎస్ఎంసీ చైర్‌పర్సన్లు, హెచ్ఎంలకు ఏడు రకాల అంశాలపై ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు వెంకట్రామయ్య, శివలింగం, జీవన్‌కుమార్, హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్లు పాల్గొన్నారు.

●రామకుప్పం బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా ఎస్ఎంసీలు, ఉపాధ్యాయులు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.సురేష్‌బాబు, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు కోరారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ జరిగింది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా తరచూ పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణప్ప, రీసోర్స్ పర్సన్లు కృష్ణారెడ్డి, బీరప్ప, శంకర్, నదంకుమార్, విజయ్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, టీడీపీ నేతలు సీతాపతి, కన్నన్, గజేంద్ర, బాలరాజు, సుబ్రీ, కేశవరెడ్డి, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

●కుప్పం: పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు భాగస్వాములు కావాలని కుప్పం ఎంఈవో-2 రాజారాం అన్నారు. కుప్పంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఎంసీల శిక్షణ కార్యక్రమం జరిగింది. సమావేశంలో జిల్లా, రాష్ట్ర రిసోర్సు పర్సన్లు, సీఆర్ఎంటీలు, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

●సోమల: సోమల హైస్కూల్‌లో పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కేశవరెడ్డి, శివరత్న హెచ్ఎంలు పాల్గొన్నారు.

●పలమనేరు: పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపునకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల విద్యాకమిటీలు సహకరించాలని పలమనేరు ఎంఈవో లీలారాణి కోరారు. గురువారం పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యాకమిటీల శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో పాటు పాఠశాల విద్యాకమిటీలు, తల్లిదండ్రులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో -2 బాలసుందరం, జిల్లా సైన్సు అధికారి చైతన్య, ఆర్.పీలు జి.రవీంద్రబాబు, పి.మణి, డి.గురుమూర్తి, సీఆర్‌పీలు హరిబాబు, రెడ్డెమ్మ, గీతా, రంజిత్ అన్ని పాఠశాలల చైర్‌పర్సన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

●రొంపిచెర్ల: మండలంలోని పాఠశాల విద్య పురోగాభివృద్ధికి సమాజంతో మమేకమై పనిచేయాలని ఎంఈవో శ్రీనివాసులు అన్నారు. గురువారం రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఇబ్రహీంఖాన్, మదరసా కమిటీ చైర్మన్ గౌస్‌పీర్‌ఖాన్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.చౌడేపల్లె: చౌడేపల్లెలో గురువారం పాఠశాల కమిటీ చైర్మన్లు, సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, హెచ్ఎం నాగరాజరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


గత్రాళ్లమిట్ట వద్ద స్తంభించిన ట్రాఫిక్

ట్రాఫిక్ జామ్

ఇబ్బందుల్లో వాహనదారులు

గుడిపాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు - చెన్నై జాతీయ రహదారిలోని బొమ్మసముద్రం రైల్వేగేటు వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్వీసు రోడ్డును ఏర్పాటు చేశాక నిర్మాణ పనులు చేపట్టాల్సిన నేషనల్ హైవే అధికారులు ఆ పని చేయలేదు. వాహనాలను గ్రామాల మీదుగా మళ్లించడంతో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. గంట సమయంలో చేరాల్సిన చోటుకు మూడు గంటలు పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో మరిన్ని కష్టాలు తప్పం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలి

● జడ్పీ సీఈవో రవికుమార్

పాలసముద్రం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని జడ్పీ సీఈవో రవికుమార్ అన్నారు. గురువారం పాలసముద్రం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ప్రజా ప్రతినిధులు, అర్జీదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఎంపీడీవో కృష్ణమహేష్‌రెడ్డి, ఈవోపీఆర్డీ రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రవికుమార్

సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు విరాళం

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు రూ.10,116 విరాళమిచ్చారు. ఈ మొత్తాన్ని చెక్‌రూపంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాఘవులుకు అందజేశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ భవాని రెడ్డెప్ప, కార్యదర్శి ఎ.రఘుపతి, వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు చెక్ అందిస్తున్న నాయకులు

మాజీ సర్పంచ్‌లకు పరామర్శ

గంగాధరనెల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): వేపంజేరి, కోటాగరం మాజీ సర్పంచ్‌లను నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కృపాలక్ష్మి పరామర్శించారు. గంగాధరనెల్లూరు మండలం వేపంజేరి పంచాయతీ సర్విరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్దారెడ్డి తండ్రి చిన్నబ్బరెడ్డి (110) వయోభారంతో ఈనెల ఒకటో తేదీన మరణించారు. ఈసందర్భంగా గురువారం సర్విరెడ్డిపల్లెలో పెద్దారెడ్డి కుటుంబ సభ్యుల్ని కలిసి ఓదార్చారు. అలాగే కోటాగరం పంచాయతీ ఎట్టేరికి చెందిన మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకున్నారు. ఆయన్ను వారింటికెళ్లి కృపాలక్ష్మి పరామర్శించారు.

పాఠశాలల యాజమాన్య కమిటీలదే కీలకపాత్ర

వెదురుకుప్పం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బడుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాఠశాలల యాజమాన్య కమిటీలే కీలక పాత్ర పోషించాలని ఎంఈవో దామోదరం తెలిపారు. గురువారం వెదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాలల యాజమాన్య కమిటీల సమావేశం జరిగింది.

తవణంపల్లె: జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈవో హేమలత, త్యాగరాజులురెడ్డి, హెచ్ఎం దేవరాజులురెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈవోలు అరుణాచాలం రెడ్డి, సబర్మతి, రిసోర్స్ పర్సన్ రాజేంద్ర, దీనవతి, గుర్రప్ప, శివాజి, సీఆర్‌పీలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

నింద్ర: జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈవోలు వసుమతిదేవి, శ్రీధర్‌రాజు, ప్రధానోపాధ్యాయులు శివయ్య, అపరంజి రాజు, కుప్పయ్య, బ్రహ్మానందం, బాలాజి, వెంకటేశులు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంఈవోలు నాగేశ్వరావు, రమేష్‌బాబు, రిసోర్స్‌పర్సన్ లక్ష్మీపతి, మురళీకృష్ణ, షబానాభాను, సీఆర్పీలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

వెదురుకుప్పం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కార్వేటినగరం తహసీల్దార్ నాగరాజు అన్నారు. గురువారం ముక్కరవానిపల్లెలో సదస్సును నిర్వహించారు. రైతుల నుంచి అర్జీలను తహసీల్దార్ స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ త్యాగరాజు, సర్వేయర్ బాబు, ఆర్ఐ కిరణ్‌కుమార్, ఉద్యోగులు హాజరయ్యారు.

పాలసముద్రం: మండలంలోని బాలకృష్ణాపురంలో రెవెన్యూ సదస్సు జరిగింది. తహసీల్దార్ అరుణకుమారి, డీటీ రిషీవర్మ, ఆర్ఐ దేవి, సర్వేయర్ గణేష్, వీఆర్వో శంకరయ్య పాల్గొన్నారు.



రోడ్డు పక్కన పేరుకున్న చెత్తా చెదారం - స్తంభించిన మురుగు

ఇళ్లత్తూరులో పడకేసిన పారిశుధ్యం

విజయపురం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఇళ్లత్తూరులో పారిశుధ్యం పడకేసింది. కనకమ్మసత్రం - చివ్వాడ రోడ్డులో చెత్తాచెదారం ఒకే ప్రాంతంలో పోగు చేయడం వల్ల దోమలు పెరిగి, స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. మురుగు స్తంభించి, వీధుల్లో ప్రవహించడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇకనైనా తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వరసిద్ధుడి సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

ఐరాల(కాణిపాకం), జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ హరీష్ కుమార్ గురువారం కుటుంబ సమేతంగా కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి, స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ మహేష్‌కుమార్, సూపరింటెండెంట్ వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాలొన్నారు.

న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ హరీష్ కుమార్‌కు వరసిద్ధుడి చిత్రపటాన్ని అందజేస్తున్న ఏఈవో రవీంద్రబాబు



బాధితుడికి 'అమ్మ ఒడి' సాయం

చిత్తూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అమ్మఒడి ఆశ్రమం బాసటగా నిలిచింది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రవీంద్రను కొందరు వ్యక్తులు చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకుడు పద్మనాభనాయుడు తన బృందంతో వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వివరాలు తెలుసుకుని బంధువులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేవరకు తన సిబ్బందిని రవీంద్రకు సాయంగా ఏర్పాటు చేశారు.

మూడువారాల శిక్షణకు ట్రైనీ కలెక్టర్ రాక

గంగాధరనెల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ రాజ్‌శాఖ తరపున ఏయే బాధ్యతలు ఉంటాయనేది తెలుసుకోవడానికి ట్రైనీ కలెక్టర్ హిమవంశీ.. గంగాధరనెల్లూరు మండలంలో మూడు వారాలపాటు ఉంటారు. మండలాల్లో అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులు, సచివాలయపై అవగాహన పొందనున్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది విధులు తెలుసుకోనున్నారు.


హిమవంశీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి

నగదు స్వాహాపై పోలీసులకు ఫిర్యాదు

సోమల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం వడ్డిపల్లె భారతంమిట్టకు చెందిన పెద్దమ్మతల్లి మహిళా సంఘానికి చెందిన సభ్యురాలు ఉషారాణి రూ.3,39,175 స్వాహా చేసిందని సంఘ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో రెండు పర్యాయాలు స్పందనలో ఫిర్యాదు చేశామని వాపోయారు. గ్రూపులోని పది మందిలో ఉషారాణి ఒక్కటే చదువుకున్న సభ్యురాలని.. మిగిలినవారు నిరక్షరాస్యులన్నారు. కొన్నేళ్లుగా గ్రూపు లావాదేవీలు, నెలనెలా సభ్యులనుంచి నగదు వసూలు చేసి బ్యాంకులో జమ చేయడం ఉషారాణి చేసేదని.. మహిళా సభ్యుల నుంచి వసూలు చేసిన నగదును సక్రమంగా బ్యాంకులో కట్టకుండా సొంతానికి కొంత నగదును వాడుకుందని తెలిపారు. కొన్ని నెలలుగా ఇలా రూ. 3,39,175 నగదును స్వాహా చేసినట్లు మహిళా సభ్యులు గుర్తించారు. బ్యాంకు నుంచి సభ్యులకు నోటీసులు అందడం.. కంతులు సక్రమంగా కట్టడం లేదని బ్యాంకు సభ్యులకు రుణాలు ఇవ్వడం మానేశారు. ఈక్రమంలోనే వెలుగు కార్యాలయంలో, అప్పటి మంత్రి పెద్దిరెడ్డికి, జిల్లా అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేశారు. స్వాహా చేసిన నగదు వసూలు కాకపోవడంతో మళ్లీ సోమల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


ఐరాలలో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఐరాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల వద్ద యూటీఎఫ్ నాయకులు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ఏకాంబరం, మండల అధ్యక్షుడు దేవరాజులు, ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, జనార్దన్, లీలావతి, సుధాకర్, వెంకటముని, గుణసుందరి, అమ్ములు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కార్వేటినగరంలోనూ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు రాబర్ట్, గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధానకార్యదర్శి జయశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు విజయకుమార్, డీపీ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

విజయపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలోనూ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంఈవో శ్యామల ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వంశీకృష్ణా, నాయకులు ఉమాశంకర్, రవి, రూబన్, సురేష్‌బాబు, హరీష్, జనార్దన్, బాబు, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలతో ఘర్షణ

పుంగనూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక లావాదేవీల మధ్య ఇద్దరు ఘర్షణ పడి గాయపడ్డారు. పుంగనూరు పట్టణంలోని ఎన్ఎస్‌పేటకు చెందిన గార్గేయ, నరసింహులు మధ్య ఆర్థిక లావాదేవీలుండగా ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఇద్దరు గాయపడి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

అగ్రికల్చర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చిత్తూరు సెంట్రల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ అగ్రికల్చర్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జేడీ మురళీకృష్ణ గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి బాల మురగన్, నాయకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం: ఇద్దరి అరెస్టు

పుంగనూరు, జనవరి2 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పుంగనూరు ఎక్సైజ్ సీఐ సురేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం పెద్దపంజాణి మండలం పెద్దరికుంట క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చౌడేపల్లె మండలం పీఎల్.కొత్తూరుకు చెందిన ప్రేమ్‌నాథ్ ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు ఆయన తెలిపారు. గల్లావారిపల్లెకు చెందిన శ్రీరాములు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే చౌడేపల్లె మండలం పాపిశెట్టిపల్లెకు చెందిన నరసింహరాజు మద్యం విక్రయిస్తూ పట్టుబడినట్లు ఆయన వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు అరుణాచలంరెడ్డి, సబర్మతి

శ్రీరంగరాజపురం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురం మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎంఈవోలు అరుణాచలంరెడ్డి, సబర్మతి ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల నాయకులు పాల్గొన్నారు.

పాలసముద్రం: మండలంలోని ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈవో రాజేంద్రప్రసాద్ ఎస్టీయూ నాయకులతో కలసి క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఎంఈవో2 గిరిజ, మండల అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నాయకులు ఆనందయ్య, ధనరాజ్, కోదండయ్య, ఏయిమలై తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రైతుల సమస్యలు పరిష్కరించండి

గుడిపాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే జగన్మోహన్ తండ్రి చెన్నకేశవులు నాయుడు కోరారు. గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే రైతుల సమస్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు



వెదురుకుప్పం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వాల లక్ష్యాన్ని పూర్తి చేద్దామని రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ మెంబరు ఎం.రాజేంద్రరెడ్డి అన్నారు. గురువారం కార్వేటినగరంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సాబీర్‌తో కలసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

యాదమరి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. జంగాలపల్లె గ్రామ శివారు తోపులో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్ఐ ఈశ్వర్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాడుతున్న మాధవరం గ్రామానికి చెందిన రాజేష్, సంపత్, జంగాలపల్లెకు చెందిన రాజేంద్ర, కుప్పయ్యలను అరెస్టు చేశారు. వారివద్ద నుంచి రూ.ఐదు వేలను స్వాధీనం చేసుకున్నారు.

సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

ఐరాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది అంటుబాటులో ఉండాలని ఎంపీడీవో ధనలక్ష్మీ ఆదేశించారు. గురువారం పుత్రమద్ది, మిట్టూరు, ముదిగోళం సచివాలయాలను సందర్శించారు. సచివాలయాల పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు.

రేపు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

చిత్తూరు అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): అంధుల ఆరాధ్యదైవం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను శనివారం మురకంబట్టులోకి కళ్లై బాలాజీ కల్యాణ మండపంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు జాతీయ అంధుల సమైక్య చిత్తూరు కార్యవర్గ సమితి జిల్లా శాఖ నేతలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే జగన్మోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ విద్యాధరితోపాటు ఇతర అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

హైందవ శంఖారావానికి రూ.2.50 లక్షల విరాళం

పుంగనూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారానికి మద్దతుగా రూ.2.50 లక్షలు ఎన్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ రెడ్డి అందజేశారు. గురువారం తన స్వగృహంలో హిందూ జాగరణ సమితి, విశ్వ హిందూ పరిషత్ సభ్యులకు ప్రయాణార్థం ఖర్చులకు రుణాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శివకుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం: తెలుగు రైతు

కల్లూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు రామనాధంనాయుడు తెలిపారు. పులిచెర్ల మండలం రాయవారిపల్లి పంచాయతీ మేడికొండవారిపల్లిలో గురువారం భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మార్కొండయ్య, ఆర్ఐ దొరస్వామి, టీడీపీ నాయకులు గోపినాయుడు, నాగరాజనాయుడు, శ్రీనివాసులునాయుడు, రవి, పార్థసారధినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను విమర్శించడం తగదు: ఎమ్మార్పీఎస్

పుంగనూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను విమర్శిస్తే సహించేది లేదని నియోజకవర్గ కన్వీనర్ నరసింహులు హెచ్చరించారు. గురువారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది మందకృష్ణమాదిగ మనువాదపార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని, ఎస్సీల్లోని ఒక వర్గానికి అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించడం సరికాదన్నారు. ఆయనచేసిన పోరాటాల వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారం జరిగినట్లు వివరించారు. బీజేపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నరసింహులు, నాగభూషణం, ప్రభాకర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, కేశవ, సురేష్, రమణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడికి గాయాలు

పుంగనూరు రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు- పలమనేరు మార్గంలోని క్రాస్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో పెద్దపంజాణి మండలం తులసిమునెమ్మ గుడి గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్(32) గాయపడ్డారు.చౌడేపల్లె మండలం విజయవాణి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంలో బయల్దేరగా పట్టణ సమీపంలోని నక్కబండకు చెందిన వినోద్ ద్విచక్రవాహనంలో పలమనేరు వైపు వెళుతూ బైపాస్ క్రాస్‌లో ఢీకొన్నారు. ప్రమాదంలో అరుణ్‌కుమార్ గాయపడగా వినోద్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి: ఎఫ్‌బీవో

చౌడేపల్లె, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌బీవో ప్రభాకర్ పేర్కొన్నారు. చౌడేపల్లె మండలంలోని తెళ్ళనీళ్లపల్లె సమీపంలో బుధవారం రాత్రి పులి సంచరించిందని గ్రామస్తులు సమాచారం అందించడంతో గురువారం ఉదయం ఆయన వచ్చారు. పులి సంచరించిందని చెప్పిన ప్రాంతాన్ని పరిశీలించారు. తెళ్ళనీళ్లపల్లె, యల్లంపల్లె గ్రామస్తులకు జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.


గ్రామస్తులకు జాగ్రత్తలు తెలియజేస్తున్న ఎఫ్‌బీవో ప్రభాకర్

శ్మశానవాటిక అభివృద్ధికి రూ.10లక్షల మంజూరు

బంగారుపాళ్యం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తుంబపాళ్యం ఎస్టీ కాలనీకి శ్మశానవాటిక లేకపోవడంతో సర్పంచ్ ఉషశ్రీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్‌లు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మండల అధ్యక్షుడు ఎస్వీ జయప్రకాష్ దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి శ్మశానవాటికకు భూమిని కేటాయించాలని తహసీల్దార్‌కు సూచించారు. ఆయన భూమిని కేటాయించడంతో శ్మశానవాటిక అభివృద్ధి కోసం ఎంపీ తన నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేశారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ చిరంజీవి, ఆయుకట్టుదారుల సంఘ అధ్యక్షుడు మురళీమోహన్, బూత్ ఇన్‌చార్జి గురుస్వామి యాదవ్, యానాదులు పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న తుంబపాళ్యం ఎస్టీకాలనీ వాసులు

పబ్లిక్ నోటీస్

ఇందు మూలముగా యావన్మంది తెలియ జేయడమేమనగా నా కక్షిదారులైన **శ్రీ జి.పురుషోత్తం నాయుడు** మరియు **శ్రీ జి.మునికృష్ణ నాయుడు, గుంటూరువాండ్లవూరు** అను వారు ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిపై ప్రతి వాది అయిన **శ్రీమతి ఇ.సుధా, W/o ఇ.బాబునాయుడు** మరియు **ఇ.బాబునాయుడు S/o ఇ.వెంకటాద్రినాయుడు**, సాయి నగర్, పెనుమూరు గ్రామం మరియు మండలం, చిత్తూరు జిల్లా అను వారిపై **గౌరవ చిత్తూరు 9వ అదనపు జిల్లా కోర్టు** నందు **O.S.No.62/2024** కేసు దాఖల చేసి ఉన్నారు.సదరు కేసు విచారణలో ఉన్నది.కాగా కేసు విచారణలో ఉన్నందున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఏ విధమైన క్రయ,విక్రయ మరే ఇతర లావాదేవీలు జరుప రాదని మరియు అట్లు జరిపిన యెడల మేము తీసుకొను సివిల్,క్రిమినల్ చర్యలు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

షెడ్యూలు

తిరుపతి జిల్లా, పాకాల ఉప జిల్లా, పెనుమూరు మండలం, చిప్పార్లపల్లి పంచాయితీ, పెనుమూరు గ్రామ లెక్క దాఖలలో గల

1.Sy.No. 761/1 an extent of Ac. 0.68 cents or 0.275 hectors full
2.Sy.No. 770/3 an extent of Ac. 0.62 cents in this
1st Item land boundaries: North: Pond canal footpath. South: 2nd Item, East: 2nd Item, West: Land belonging to Yaddula Venkata Reddy, Ranga Reddy etc.
A 0.15 cents worth of land between these checks, a well, bari, gadda and canal water rights in it, equipped with 5H.P. 2/3 rd part of area including motor, service connection etc. 0.10 cents, various species of trees in the said Gadda canal, 2/3rd part right of pipelines to Kaiya in the said Well water survey no.770/7 to reach pipelines
3. 2nd share right : North: Pond canal road.South: Pond Canal and land belonging to Y. Rangareddy etc. East: Land bearing survey no.761/1,West: 1st Item and land belonging to Y. Venkata Reddy, Rangareddy etc.
A 0.47 cent land between these check carts is full.
4. along with circar Survey No. 770/7 for land measuring A 0.91 cents boundaries:
North: Dam embankment, South: Land belonging to S.Bujji Reddy, East: The following land bearing Survey No. 770/14,West: Land belonging to Nagara,
A 0.91 cent or 0.368 hectare of land between these check carts is full of various types of leafy trees in the said land.
5. Circar - Dry-Survey No.770/14 of land measuring A 0.18 cents.
North: Land bearing survey no.770/6, South: Pathway, East: Pathway, West: Land bearing Survey No.770/7.
Extent of Ac 0.15 cent or 0.060 hectare of land between these drainages of 1/6th of the new pond water of the said land. Including the right of pond drainage from the said new pond to the land in the above survey numbers.
For survey numbers, 772,770, the tractor and lorry in survey number 774 have right of way for you and us along with the right of way to come and go on the footpaths to the above lands. The above lands are full of different kinds of leafy trees.
6.తిరుపతి జిల్లా, పాకాల ఉప జిల్లా, పెనుమూరు మండలం,పెనుమూరు పంచాయితీ, పెనుమూరు గ్రామ లెక్క దాఖల, సర్కారు పుంజ సర్వే నెం.468/2, విస్తీర్ణం ఎ.5.06 సెంట్లు
1st item land: North: Land belonging to K.Muniratnam Acchari, South: 2nd item land,East: Land belonging to K. Muniratnam Acchari,West: Land belonging to K. Muniratnam Acchari. A 0.06.1/2 cents land fill between these checks.
7. 2nd item land
North: Coconut trees belonging to 1st item Bhoomi, K. Muniratnam Achari, South: Peddineni Shri Ramulu Naidu's land,East: Land owned by Peddineni Sriramulu Naidu, West: The land belonging to Kuvaaru Siddaiah.
In these ac. 2.27 cents full sale deed right joint 2/5th share, in these well, barigadda channel water right joint share, motor service connection share
8.తిరుపతి జిల్లా, పాకాల ఉప జిల్లా, పెనుమూరు మండలం,చిప్పారపల్లి పంచాయితీ, పెనుమూరు రెవెన్యూ గ్రామ లెక్కదాఖల, గుంటూరువాండ్లవూరు, గ్రామ కంఠం డ్రై సర్వే నెం.791 కొత్తగా నిర్మించి ఉన్న ఆర్‌సిసి ఇల్లు ఈక్రింది హద్దులలో
North: Land of G.Venkatadri naidu, South: House of A. prakash East: Potthula jaaga, West: Land of K.Nagaraja Naidu
In these east west 45 feet or 13.716 meters, north south: 25 feet or 7,62 meters in these 1125 sq. fet or 125 sq.yards or 125 yards constructed RCC house along with windows, door, door frames, almariahs, four side walls base with roof.

ఇ. సుగుణ శేఖర్ రెడ్డి,
ఎం.వాసు, బి.ఎల్. చరిష్ కుమార్, న్యాయవాదులు,
డి.నెం.22-411/5, శ్రీ సాయి నిలయం,
రెడ్డి & రెడ్డి కాలనీ, కట్టమంచి, చిత్తూరు, సెల్ : 9440703878